# ఆఫీసరుగారి బదిలీ

శ్రీ రాగి

సాయంకాలం. ప్రశాంత వాతావరణం. అప్పుడే వాన కురిసి వెలిసింది. సూర్యుడు మబ్బుచాటునుంచి తప్పించుకొని తన కాంతి కిరణాలను భూమిమీద ప్రసరింప జేస్తున్నాడు. అది ప్రయాణీకులబంగళా. చుట్టూ పెద్ద కాంపౌండు. అన్ని వైపులా రకరకాల వృక్షాలు ఏపుగా పెరిగి బంగళాకు శోభ కూరుస్తున్నాయి. బంగళాకు తూర్పు వేపు కాంపౌండులో విశాలమైన ఖాళీస్థల ముంది. అక్కడ వలయాకృతిలో పెద్దపెద్ద బల్లలు, కుర్చీలు పేర్చబడివున్నాయి. బల్లల మీద రకరకాల అల్లికలతో కూర్చిన అందమైన గుడ్డలు పరచబడివున్నాయి.

ఆ సాయంకాలం బంగళా అంతా చాలా సందడిగా వున్నది నౌకర్లు హడావుడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. కొంతమంది నీటుగా ముస్తాబై, నౌకర్లకు పనులు పురమాయించుతూ అధికారం చేస్తున్నారు.

టైము అయిదు గంటలు కావస్తున్నది. బంగళా గేటుదగ్గర ఇద్దరు వ్యక్తులు, ధోవతి, కోటు, తలగుడ్డలతోను నీటుగా ముస్తాబై, లోనికి వచ్చే అతిథులను ఆహ్వానిస్తున్నారు

చాలామంది ప్రజలు, వుద్యోగులు జంటలు జంటలుగా రావటం మొదలు పెట్టారు. అతిథులకోసం వేయబడిన కుర్చీలు చాలావరకు నిండాయి. సరిగా అయిదున్నరకి ఒకఆకుపచ్చని కారు బంగళా గేటుదగ్గర ఆగింది. కారులోనుంచి ఒక నలభైయేళ్ళ వ్యక్తి - సుందరమైన ముఖం. పసిమివన్నె చాయ, బలిష్ఠమైన దేహం. ప్రసన్న వదనంతో దిగాడు. అతడు ధరించిన సూటు మంచి ఖరీదైనది. నెత్తిన టోపీ వున్నది.

గేటుదగ్గరవున్న ఉద్యోగులు అతనికి అభివందనంచేసి లోనికి దారి చూపించారు ఆయన లోనికి రాగానే, కుర్చీలలో కూర్చొన్నవారు గౌరవపురస్సరంగా లేచి నిలబడ్డారు. వలయాకారంలో అమర్చబడిన ఆ కుర్చీల మధ్య, ఎత్తుగా అందమైన రోజ్‌వుడ్ కుర్చీ ఒకటి వేయబడివుంది సూటువేసుకొన్న వ్యక్తి దానిలో ఆసీనుడైనాడు. ఆయనతోపాటు అందరు తమ తమ స్థానాలలో కూర్చొన్నారు.

అయిదునిమిషాలలో అతిథులందరికీ ఫలహారాలు, పండ్లు, టీ, కిళ్లీలు, సిగరెట్లు పంచబడ్డాయి. అందులో ఎవరో "యింక కానివ్వండి" అన్నారు. అతిథులందరూ, చిరునవ్వుముఖాలతో ఫలహారాలు సేవించటము మొదలు పెట్టారు. సూటు వేసుకున్న వ్యక్తిప్రక్కన కూర్చొన్న వర్తక ప్రముఖుడు రమణారావు ఆయనను ఏదో సంభాషణలో దింపి నవ్విస్తున్నాడు.

అరగంటలో అతిథులంతా ఫలహారాలు ముగించి, టీ త్రాగి, కిల్లీలు నములుతూ, ధూమపానం మొదలు పెట్టారు. రమణారావు లేచి గొంతు సవరించుకొని యేదో చెప్పటం ప్రారంభించాడు. అతిథులు తమతమసంభాషణలను ఆపివేసి, అతడు చెప్పే మాటలను ఆసక్తితో వినటానికి సంసిద్ధులయినారు.


"మహాశయులారా! - మనం ఈ రోజున ఇక్కడ ఎందుకు సమావేశమైనామో చెప్పనవసరం లేదనుకుంటాను ఈరోజు మనకు చాలా విచారకరమైన దినం. ఎందుకంటే మన జిల్లా ఆఫీసరుగారైన రమేశంగారు ఇంకో జిల్లాకు బదిలీ చేయబడిన సందర్భంలో వారికి వీడ్కోలు ఇవ్వటానికి మనం ఇక్కడ సమావేశమైనాము. వారిని మనం వదులుకోటం అంటే యెంత విషాదకరమైన విషయమో మీ అందరికీ తెలుసు. వారు ఇతర ఆఫీసర్ల వంటివారు కారు. వారు తమవుద్యోగ ధర్మాలను 'తు, చ.' తప్పకుండా అనుసరిస్తారు. తమ ఉద్యోగనిర్వహణలో ఎటువంటి ఆటంకాలువచ్చినా జంకరు. ఇలాంటి ఆఫీసర్లు మనకు ఈ రోజుల్లో దొరకరంటే అతిశయోక్తిగాదు. వీరిని యీ జిల్లానుంచి ఇంత త్వరలో నే బదిలీ చేయటం మన దురదృష్టం వీరి పరిపాలన కొన్నాళ్లు మనం చవిచూచినతర్వాత మరచిపోవటం కష్టం. వీరికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అని ముగించి శ్రేష్ఠిగారు తమ స్థానంలో కూర్చున్నారు.

అతిథులలోనుంచి కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. ఆఫీసరుగారి ముఖంలో చిరునవ్వు తాండవించింది.

ఇంకొక తలపాగాఆయన లేచి చెప్పటం మొదలు పెట్టాడు.

" మన ఆఫీసరుగారిని గురించి రమణారావుగారు చెప్పినవిషయాలు చాలా వాస్తవమైనవి అసలు వారిని మనజిల్లాకు వేసినపుడే మనమెంతో అదృష్టవంతులమని అనుకొన్నాను. వారు యిక్కడ పనిచేసిన రెండు సంవత్సరాలలోనే ఆ విషయం


నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది. మేహము నిస్త్రాణ, నిస్సత్తువ మొదలగు వాటిని హరించి బలమును రక్తవృద్ధినికలిగించును. 20తు|| డబ్బీ రు 3-4 పోస్టేజి అ 15

పి సి ఏ అండ్ కో, "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి నెల్లూరు జిల్లా

కలవరపడు స్త్రీలు!



"కుమార్తి" టానిక్ను వాడవలెను మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం

వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్‌స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs P Devee (P. A) Calcutta 40.
ఈ క్రిందిచోట్ల దొరకును.
INDO MEDICAL SUPPLIES
29, Vaidyanatha Mudali Street G. T. Madras-1

స్పష్టమయింది. వారు సేవాధర్మంలో దేనినీ లెక్క జేయరంటే అతిశయోక్తి గాదు. వారి పరిపాలనలో ప్రజలకు గానీ, వారిక్రిందపని చేసే ఉద్యోగులకు గానీ అన్యాయం జరిగిందని ఎవరన్నా అంటే, అది వారంటే కిట్టని వాళ్లు చేసే ప్రచారమని మనం వెంటనే నమ్మవచ్చు. వారి హయాంలో వారి క్రింద ఉద్యోగస్థులలో ఋజువర్తనం అభివృద్ధి అయిందని గట్టిగా చెప్పవచ్చును. ఇంత త్వరలో వీరు ఇక్కడనుంచి బదిలీ కావటం చాలా విచారకరం. వీరిని ప్రభుత్వమువారు ఇక్కడనే కొన్నాళ్లు వుంచితే బాగా వుండేదని నా అభిప్రాయం. భగవంతుడు వీరికి ఆయురారోగ్యములు ప్రసాదించుగాత!" అని చెప్పి తన సీటులో ఆసీనుడయ్యాడు.

బిస్కట్టు ఫ్యాక్టరీ యజమాని పాపారావు, సినిమా ప్రొప్రయిటరు వినోదారావు, అచ్చాఫీసు ప్రొప్రయిటరు రాజారావు, పైన చెప్పినవారి అభిప్రాయాలను బలపరచుతూ ఉపన్యసించారు. ఆ ఆఫీసరుగారు అంత త్వరలో బదిలీ కావటం దురదృష్టమే నన్నారు.

అందరిలోకి చివరగా కూర్చొన్న ఒక గుమాస్తా కాబోలు లేచి ఇలా అన్నాడు. "........మన ఆఫీసరుగారు బదిలీ అయినారని వినగానే అపరిమితంగా దుఃఖించిన వాళ్ళల్లో నే నొకణ్ణి వారి హయాంలో మనం ఎన్నో విషయాలు నేర్చుకొన్నాం. ప్రజ లెవ్వరూగూడా, ఏ పనికైనా, నాబోటి చిన్న ఉద్యోగుల దగ్గరికి రావలసిన అగత్యంలేకుండా చేశారు మన ఆఫీసరుగారు. అదే మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పింది. కాఫీ, సిగరెట్లు మొదలైన దురలవాట్లు మానుకొన్నాం. సినిమాల జోలికి అసలే పోవటంలేదు. గాంధీగారిలాగ తక్కువడబ్బుతో సంసారం సాగించటం నేర్చుకొన్నాం. ఖాదా దుస్తులే ధరిస్తున్నాం. వళ్లువంచి పనిచేస్తున్నాం. ఇలా చెప్పుకుపోతుంటేమనం ఈ స్వల్ప కాలంలో నేర్చుకొన్న గుణాలు ఓ పెద్ద పుస్తకంగా వ్రాయవచ్చు. అజీర్ణరోగ కారణంగా డాక్టరు బిల్లు చెల్లించుకొనే అవసరం ఏమాత్రం మనకిప్పుడులేదు. ఇది ఎంతగానో సంతోషించవలసిన విషయంగా నేను భావిస్తున్నాను.

మన జీతాలు చాలా తక్కువకావటం వల్ల వీరి హయాంలో మనలో కొంతమంది అకారణంగా అసంతృప్తి చెందియుండవచ్చు. అందుకు ఆఫీసరుగారు బాధ్యులు గారు. జీతాలు ఎక్కువచెయ్యాలనే వారికి వుండవచ్చును. కాని అది వారిచేతిలో పని కాదుగదా! మనం ఎంతో శ్రమచేస్తేగాని అబ్బని గుణాల్ని ఈ ఆఫీసరుగారి హయాంలో మనం ఇంత తేలికగా అలవరచుకొన్నామంటే అది అంతా మన ఆఫీసరుగారి చలవే.

కాబట్టి ఇటువంటి ఋజువర్తనంగల ఆఫీసరుగారు బదిలీ అయిపోతున్నారంటే ఎవరికి విచారముండదు? వారిని ఇంకా కొంత కాలం ఇక్కడ వుంచనందుకు నా తరఫున మీ అందరితరఫునా విచారం వెలిబుచ్చుతూ వారికి భగవంతుడు మేలుచేయుగాక అని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను" అంటూ ఆయన తనకుర్చీలో చతికిలబడ్డాడు.

తిరిగి కరతాళధ్వనులు చెలరేగాయి.

తన వీడ్కోలుకు సమాధానం చెప్పటానికి ఆఫీసరు రమేశంగారు లేచారు.


## రసాయన్ బిళ్లలు


(GOLD & PEARL)



మీకు ఆకలిని కలిగించి, ఆరోగ్యాన్ని. బలాన్ని వయస్సు లింగభేదంతో నిమిత్తం లేకుండా యిస్తుంది. ట్యూబ్ వెల రు 4. (వి పి అదనం) రసాయన ఆయిల్ (With-Musk) ప్రాచీన మహర్షులు. అన్ని రకాల బలహీనతలను పోగొట్టుటంలో మేటి అన్నారు. సీసా వెల రు. 6/- (వి. పి. అదనం)

Mrs. P. Devee, F. D. S. (A P) Calcutta-40,
స్టాకిస్టు: ఇండో మెడికల్ సప్లయిస్,
29, వైద్యనాథ్ మొదలి వీధి; మద్రాసు - 1.





"మీ రినాడు నా యీ బదిలీ సందర్భంలో చేసిన గౌరవానికి ఎంతో కృతజ్ఞుడను. రాజా రావుగారు, పాపారావుగారు, రమణారావు గారు యింకా యితర ప్రజా ప్రముఖులైన మీరంతా ముఖ్యమైన మీపనులు మానుకుని ఈ సమావేశంలో పాల్గొన్నందుకు, నేను మీకు - అంటే ఈ జిల్లా ప్రజలకు చేసిన అత్యల్పమైన సేవను ఎంతో గొప్పగా పొగడుతూ అభినందించినందుకు, నాకు చాలా సంతోషంగావుంది. నేనునిర్వర్తించినసేవాధర్మాన్ని అర్థంచేసుకొని సహకరించినందుకు ఎంతో కృతజ్ఞుడ్ని. మీరు చెప్పినవన్నీ విన్న తర్వాత మీకు నాయందు, ఎంతో భక్తిగౌరవాలున్నాయని విశదమౌతున్నది. తర్వాత నేను బదిలీ అయినందుకు మీరు చాలా విచారిస్తున్నట్లుగాకూడ తెలుస్తున్నది. అందుకనే మీకో చిన్న సలహా ఇవ్వటానికి నేను సాహసిస్తున్నాను. నా కుటుంబ పరిస్థితులవల్ల నేమి, మీరు చెప్పిన మాటలు విన్న తర్వాతనేమి, ఈ జిల్లాలో ఇంకా కొంతకాలముండి మీ సేవ చెయ్యాలని కుతూహలంగా వుంది. అది అనుకూలం చేసే వుపాయం మీ చేతుల్లోనే వుంది. మీరంతా కలిసి ఒక విజ్ఞాపన ప్రభుత్వానికి అందచేస్తే బహుశా నా బదిలీ ఆగిపోవచ్చు. అందుకు మీరు ముందుకు వస్తారని ఆశిస్తున్నాను" అంటూ ఆఫీసరుగారు తమ కుర్చీలో ఆసీనులైనారు.

ఆఫీసరుగారి ఉపన్యాసను అక్కడి ప్రజలలోనూ ఉద్యోగస్థులలోనూ కొంత కలకలం బయలుదేరతీసింది. రెండు మూడు నిమిషాల తర్వాత రమణారావు లేచి ఇలా అన్నాడు.

"ఈ రెండుసంవత్సరాలలోనూ, మీ పరిపాలనలో ఈ జిల్లా ప్రజలైన మేమూ— మీ క్రింది ఉద్యోగస్థులూ, ఎంతగానో సుఖించాము. బాగుపడ్డాము. మీరు నిజంగా ఇక్కడే కొంతకాలం వుండాలని మేము కోరుకొన్నట్లయితే మిమ్మల్ని 'స్వార్థపరుల' క్రింద జమగడతారు. పైగా మీకిప్పుడు బదిలీఅయినజిల్లా ప్రజలకు, అక్కడి ఉద్యోగులకు తీర్చలేనినష్టం కలగచేసినవాళ్ళమవుతాం. కాబట్టి మీరు కొంతకాలం ఆ క్రొత్తజిల్లాలోకూడా పనిచేసి, ఆ జిల్లా ప్రజలకు అక్కడి ఉద్యోగులకు మీ పరిపాలనా సామర్థ్యంవల్ల, మేలు కలగచేస్తారని ఆశిస్తున్నాను" అని రమణారావు కూర్చొన్నాడు.

అక్కడి సమావేశమైన ప్రజలూ, వుద్యోగులూ ఆయన చెప్పిన మాటలను బలపరుస్తున్నట్లుగా కరతాళధ్వనులు చేశారు.

ఆఫీసరుగారి ముఖం కళ తప్పింది. తరంగాలలాగా వారి ముఖంలో అనేకభావాలు పొడగట్టినాయి. ★




—అప్పుడు మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు

మీ దుస్తులు చాలనట్లుగా క్రుంగుతాయని మీకు మళ్లీ ఎన్నటికి బాధ ఉండదు! మీరు నూలుబట్ట కాని కుట్టి తయారుగానున్న దుస్తులు కాని కొనునపుడు 'సాన్ఫొరైజ్‌డ్' (Sanforized) ట్రేడు మార్కుని గమనిస్తే చాలును. ఎన్నోసార్లు ఉతికినా కూడ మీ దుస్తులు హాయిగా సరిపోయేటట్లు ఉండుటకు యిది హామీ.

భారతదేశములో ముఖ్యమైన మిల్లులు యిప్పుడు 'సాన్ఫొరైజ్‌డ్' బట్టలను ఎన్నో జనప్రియమైన రకములు డ్రిల్లులు, పాప్లినులు, నాజూకైన షర్టింగులు సహా తయారుచేస్తున్నారు. మీరు కొన్న ప్రతి నూలుబట్ట మీద 'సాన్ఫొరైజ్‌డ్' మార్కును గమనించండి!

ముఖ్య గమనిక
మీ దర్జీతో చెప్పండి:
"ఇది 'సాన్ఫొరైజ్‌డ్' బట్ట— కుట్టేముందు తడపవద్దు."

·SANFORIZED· REGD TD MK
SHRUNK FABRIC

సాన్ఫొరైజ్‌డ్ — కె — మెహ్‌మాన్:
మనోరంజకమైన ఈ హిందీ ప్రసారమును రేడియో సిలోన్‌లో ప్రతి మంగళవారము రాత్రి 7-30 గం|లకు 41 మీటర్లపై వినండి.

ACP. 1787

సాన్ఫొరైజ్‌డ్ సర్వీస్, 'పారిజాత్' నేతాజీ సుభాష్ రోడ్, మెరీన్ డ్రైవ్, బొంబాయి 2